GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 272 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 30.03.2025 | పేజీలు : 3




# టీడీపీ వారసులం, పెత్తందారులం కాదు

## ఆవిర్భావ దినోత్సవంలో చంద్రబాబు

**టీ మీడియా, మార్చి 29, మంగళగిరి :**
పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురైనా తెలుగుదేశం ఎన్నడూ వెన్నుచూపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 43 ఏళ్లుగా సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకుంటూ ముందుకు సాగుతోందని చెప్పారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్?లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు పసుపు జెండాను ఆవిష్కరించారు. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడిన చంద్రబాబు తెలుగువారు ఉన్నంతవరకు పార్టీ ఉంటుందని ఉద్ఘాటించారు.వాళ్లంతా కాలగర్భంలో కలిసిపోయారు: తెలుగుదేశం వారసత్వాన్ని భావితరాలకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు. టీడీపీని లేకుండా చేస్తామన్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోయారని అన్నారు. కార్యకర్తలు కేవలం కాగితాలు ఇస్తే పదవులు రావని, క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదన్నారు.

**పసుపు సైన్యానికి పాదాభివందనం**
పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి సీఎం చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా, తెలుగు వారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా, ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా అని కొనియాడారు. రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా అని ప్రశంసించారు. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా మన పసుపు జెండా అని చంద్రబాబు తెలిపారు.

**చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేం**
ప్రతీ కులానికి న్యాయం చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టంచేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ లేని సంస్కృతి గత 5 ఏళ్లలో చూశామన్నారు. ఆస్తుల విధ్వంసం జరిగినా, రాజకీయ హత్యలు చేసినా, ఆర్థిక మూలాలు దెబ్బతీసినా కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. మంచికి మంచిగా ఉండే మనం, తప్పు చేసి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఉపేక్షించమని చంద్రబాబు హెచ్చరించారు. చెడును శిక్షించకపోతే మంచిని కాపాడలేమని అన్నారు.

**తెలుగుదేశం కి తిరుగేలేదు**
కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి తిరుగేలేదని తెలిపారు. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతీ తెలుగుదేశం కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామన్నారు. ప్రజల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. పేదరికం లేని సమాజం కోసం: రాష్ట్ర జనాభాను పెంచుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కనీసం ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా దంపతులు ఆలోచన చేయాలని కోరారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి-బంగారు కుటుంబం తీసుకొస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. సంపద సృష్టించాలి, ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమన్నారు. అట్టడుగున ఉన్నవారిని సంపన్నులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేస్తే తెలుగుదేశం పార్టీకి తిరుగు ఉండదని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు.

# భూకంపం నుంచి ఎమ్మెల్యే ఫ్యామిలీ సేఫ్

## క్షేమంగా హైదరాబాద్‌కు

**టీ మీడియా, మార్చి 29, రామగుండం :**
ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కుటుంబం శుక్రవారం బ్యాంకాక్‌లో సంభవించిన భూకంపం నుంచి ప్రాణాలతో బయటపడింది. శనివారం (మార్చి 29న) క్షేమంగా హైదరాబాద్‌కు రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యులు చేరుకున్నారు.



**హైదరాబాద్ చేరుకున్న కుటుంబం**
అక్కడ సంభవించిన భారీ భూకంపం ధాటికి అనేక బిల్డింగులు కుప్పకూలాయి. దాదాపు వేల మంది మృత్యువాత పడుంటారని అంచనా. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, స్థానిక నేతలు ఆందోళనకు గురయ్యారు. అయితే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈరోజు హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో సతీమణి మనాలిని హత్తుకున్నారు.జనాల అరుపులు కేకలు వినిపించాయి. కిటికీలోంచి బయటకు చూస్తే పక్కనున్న భవనాలు పేకమేడల్లా కూలిపోతూ కనిపించాయి. అంతే ఒక్కసారిగా గుండె ఆగిపోయినంత పనైంది. నేను, నా పిల్లలు భయంతో గజగజ వణికిపోయాం. 35వ అంతస్తులో ఉన్న మేం అంతలోనే తేరుకొని మెట్ల మార్గంలో పరుగెత్తుకుంటూ కిందికి వచ్చేశాం. భూ కంపం తీవ్రతకు హొటల్ పై కప్పు పెచ్చులు ఊడి కింద పడ్డాయి. బయటకు వచ్చి చూశాక ఆ భవనం ఒకవైపు ఒరిగిపోయి కనిపించింది. ఒక దశలో ప్రాణాలమీద ఆశలు కూడా వదులుకున్నాం. అయితే, దేవుడి దయ వల్ల నాకు, నా పిల్లలకు, మాతోపాటు ఉన్న వారెవరికీ ఏమీ కాలేదు" –మనాలి ఠాకూర్, ఎమ్మెల్యే సతీమణి

**వివాహ విందు కోసం బ్యాంకాక్**
మనాలి ఠాకూర జిల్లాలోని రామగుండం శాసనసభ్యుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భార్య. ఘటన షాక్ నుంచి కాస్త తేరుకున్నాక బ్యాంకాక్ నుంచి మనాలి ఠాకూర్ ఈటీవీ భారత్‌తో ఫోన్‌లో మాట్లాడారు. బంధువుల వివాహ విందుకు హాజరయ్యేందుకు రాజ్‌ఠాకూర్ భార్య మనాలి, కుమార్తె మానస, కుమారులు ప్రతీక్, నిధీశ్‌లు బుధవారం(మార్చి 26) బ్యాంకాక్ వెళ్లారు.అక్కడ 38 అంతస్తుల నోవాటెల్ హొటల్‌లో 35వ అంతస్తులోని ఓ రూమ్ తీసుకున్నారు. గురువారం పెళ్లి విందుకు హాజరయ్యారు. వేడుక అనంతరం శుక్రవారం సాయంత్రమే బ్యాంకాక్ విమానాశ్రయం నుంచి హైదరాబాద్ బయలుదేరాల్సి ఉందని, కానీ మధ్యాహ్న సమయంలో భూకంపం మొదలైందని మనాలి తెలిపారు.

**పెద్ద పెద్ద భవనాలు నేలమట్టం**
తమ కళ్ల ముందే బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టం అవుతుంటే తీవ్ర భయాందోళనలకు గురైనట్లు వెల్లడించారు. రోడ్లపై పెద్ద శబ్దంతో జనాల హాహాకారాలు ఆందోళన కలిగించాయన్నారు. భూకంపం ఘటన గురించి తెలిసి షాక్‌కు గురయినట్లు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ తెలిపారు. తన కుటుంబం క్షేమంగా బయటపడ్డందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

## 16మంది నక్సల్ హతం

**టి మీడియా, మార్చి 29,సుక్మా :**
ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సుక్మాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా సంస్థలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. ఆయుధాలు మార్పును తీసుకురాలేవని, కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని హితవు పలికారు.స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో శుక్రవారం పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. శనివారం ఉదయం కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుండగా కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఈ క్రమంలోనే ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు.



భారీగా ఆయుధాలు స్వాధీనంఘటనాస్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ సుందర్?రాజ్ తెలిపారు. ఘటనాస్థలంలో ఏకే-47 రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇన్సాస్ రైఫిల్, పాయింట్ 303 రైఫిల్, రాకెట్ లాంచర్, బారెల్ గ్రెనేడ్ లాంచర్, పేలుడు పదార్థాలతో పాటు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని నిశ్చయించుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. సుక్మాలో జరిగిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 16 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని ఎక్స్ మాధ్యమంలో పోస్ట్ చేశారు. అడవుల్లో ఆయుధాలతో ఉన్నవారికి విజ్ఞప్తి చేసిన అమిత్ షా ఆయుధాలు మార్పును తీసుకురాలేవని పేర్కొన్నారు. కేవలం శాంతి, అభివృద్ధితోనే మార్పు సాధ్యమని హితవు పలికారు.

**మూడ నెలల్లో 130మందికి పైగా**
మావోయిస్టులు లేని దేశంగా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్? షా ప్రకటించిన తర్వాతే ఛత్తీస్?గఢ్?లో యాంటీ నక్సలిజం ఆపరేషన్స్ ముమ్మరంగా జరుగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోనే ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 132 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇక తాజాగా ఎన్?కౌంటర్? ఈ ఏడాదిలోనే జరిగిన జరిగిన మూడో భారీ ఆపరేషన్.

# కాల్పులతో ఉలిక్కిపడ్డ పాతబస్తీ

- అసలు ఏం జరిగిదంటే..?

**టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్ పరిధిలోని కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వివిధ రకాల వ్యాపారులు భారీగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య చిన్నపాటి గొడవ కాల్పుల దాకా వెళ్లింది.

మిగతా 3లో..












# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**సిట్ విచారణకు హాజరైన శ్రవణ్ రావు**

3లో..

**పోలీసులకు సహకరించాలని సుప్రీం ఆదేశం**

**టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ బ్యూరో :**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడుగా ఉన్న శ్రవణ్‌రావు శనివారం సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. మార్చి 29న తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన, విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు.



# విద్యా రంగంలో విశేష సేవలకు ప్రతిష్ఠాత్మక గౌరవం









**• మాజీ గెజిటెడ్ హెడ్ మాస్టర్ అతీఖ్ అహ్మద్‌కు గౌరవ డాక్టరేట్**

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**

టీచర్ గా, హెడ్ మాస్టర్ గా, విశిష్టమైన సేవలతో, విద్యా రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు అతీక్ అహ్మద్ కు , వరల్డ్ పీస్ ఆఫ్ యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, అమెరికా వారు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారు, అతీక్ అహ్మద్ కు మెంబర్షిప్ ఇచ్చి, గౌరవించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ లభించింది. విద్యార్థులకు కేవలం పాఠాలను నేర్పడమే కాక, వారికి నిజమైన జీవిత విలువలను బోధిస్తూ, ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా మార్గనిర్దేశం చేయడమే తన ప్రధాన బాధ్యతగా భావించిన అతీక్ అహ్మద్, ఎన్నో రకాల వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపారు.సమగ్ర విద్యాబోధన, క్రమశిక్షణ, నాణ్యమైన అధ్యయన విధానాల వల్ల వరుసగా ఆరు సంవత్సరాలు 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులను, తన స్వంత పిల్లలు గా ప్రేమించి, విద్యా బుద్దులు నేర్పిన కృషీవలుడు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లలో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దారు. వారు ప్రదర్శించిన ప్రయోగాలు, ఆవిష్కరణలు శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉన్నాయని నిపుణులు ప్రశంసించారు. భిన్న విభాగాల్లో నిర్వహించిన సబ్జెక్ట్ పోటీల్లో విద్యార్థులు అనేక అవార్డులు, రివార్డులు పొందేలా ఉత్తమ శిక్షణను అందించారు.అయితే విద్య కేవలం పుస్తక జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకూడదని భావించి, విద్యార్థులకు క్రీడల్లో కూడా ప్రోత్సాహం అందించారు. ఫలితంగా, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక కరాటే పోటీల్లో విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు.తన 35 ఏళ్ల ఉద్యోగ కాలంలో , సేవల స్ఫూర్తితో ముందుకు సాగి, ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయ గురువు. సామాజిక బాధ్యతను నెరవేర్చిన గొప్ప గురువు.ప్రతి దసరా పండుగకు అనాథ పిల్లలకు కొత్త దుస్తులను పంపిణీ చేసి, వారిలో ఆనందాన్ని నింపే గొప్ప దాతృత్వాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు మాత్రమే కాక, సమాజానికి సేవ చేయడంలోనూ అతీక్ అహ్మద్ ముందుండే వ్యక్తి.దశాబ్ద కాలంగా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు కేవలం బోధనే కాదు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తనవంతుగా సహాయం అందించడంలోనూ ముందు వరుసలో నిలిచారు. పది సంవత్సరాల పాటు, తన పాఠశాల విద్యార్థుల ఫీజులను తన స్వంత డబ్బుతో చెల్లించి, వారి విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చేయడంలో అంకితభావాన్ని చూపారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక ప్రయోజనాలు తాను హెడ్ మాస్టర్ గా పనిచేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అజ్జకొల్లు వనపర్తి జిల్లా పాలమాకుల , రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు అత్యుత్తమ వసతులు అందించేలా పలు విధానాలను అమలు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనువైన పద్ధతులను ప్రోత్సహించారు.పాడు పడ్డ పాఠశాల భవనాలకు, దాతల సహకారంతో, తన స్వంత డబ్బులతో ఏషియన్ పెయింట్స్ వేయించి, అత్యంత సుందరంగా తీర్చి దిద్దిన రూపశిల్పి.తన వినూత్న విద్యా విధానాలు, సమాజానికి అందించిన సేవల వల్ల ప్రభుత్వ అధికారుల నుండి, ఇతర విద్యా సంస్థల నుండి అనేక ప్రశంసలు అందుకున్నారు.పలు ప్రతిష్ఠాత్మక అవార్డుల విజేత మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు, ఉత్తమ హెడ్ మాస్టర్‌గా ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. విద్యా సేవలో తనదైన ముద్ర వేసిన వ్యక్తిగా అనేక సార్లు సన్మానింపబడ్డారు.




### గౌరవ డాక్టరేట్ ప్రదానం

విద్యా పరంగా రకరకాల కార్యక్రమాలు నిర్వహించి విశిష్ట సేవలు అందించిన అతీక్ అహ్మద్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కు ఈ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. విద్యా, రాజకీయ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు , కుటుంబ సభ్యులు , ఆత్మీయులు , ఎందరెందరో అతీక్ అహ్మద్‌ను అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా అతీక్ అహ్మద్ భావోద్వేగంగా స్పందిస్తూ, ఈ గౌరవ డాక్టరేట్ నాకు లభించడం ఆనందమే కాక, మరింత బాధ్యతను కూడా పెంచింది. నా శక్తిమేరకు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు, సమాజంలోని ప్రతి పేద పిల్లవాడికి నేర్చుకునే అవకాశం కల్పించేందుకు, సమాజానికి నా సేవలను నిరంతరం కొనసాగిస్తాను. అని డాక్టర్ ముహమ్మద్ అతీక్ అహ్మద్ అన్నారు.

### పదవీ విరమణ అనంతర సేవలు

పదవీ విరమణ చేసిన తరువాత కూడా విద్యార్థుల శ్రేయస్సు కోసం, ఉద్యోగుల సమస్యల సాధన కోసం సేవలను కొనసాగిస్తూ, పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారు.

అంతేగాక, విద్య మాత్రమే మన సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. నేటి విద్యార్థులే , రేపటి భావి భారత పౌరులు , కాబట్టి ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లే హక్కును పొందాలి. అందుకోసం నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాను అని ఆయన సెలవిచ్చారు.మొత్తంగాఅతీక్ అహ్మద్ విద్యారంగానికి చేసిన ఎనలేని సేవలకు గౌరవ డాక్టరేట్ లభించడం నిజంగా గర్వకారణం. విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకురావడానికి, సమాజంలో మార్పును తీసుకురావడానికి ఆయన చేసిన కృషి నిరంతరం చిరస్మరణీయంగా నిలిచిపోతుంది.

## క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

**• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**



పెద్ద మందడి మండలం, పామిరెడ్డిపల్లి గ్రామము ఎస్లో (పీపీఎల్?07) పామిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ ను ఉగాది , రంజాన్ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించినారు.ఇట్టి టోర్నమెంట్ కు మొదటి బహుమతి 20,000 మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి రెడ్డి నిరంజన్ రెడ్డి ఇవ్వడం జరిగింది . ద్వితీయ బహుమతి 10,000/- తృతీయ బహుమతి 5,000/- ఎమ్.మన్నెపు రెడ్డి ఇవ్వడం జరిగింది. మాజీ మంత్రి వెంట పామిరెడ్డిపల్లి గ్రామానికి, చెందిన నాయకులు మన్నెపురెడ్డి, మాజీ రవిచందర్ రావు , సందడి.గోవర్ధన్ రెడ్డి , లక్ష్మణ్ గౌడ్ , నాగేందర్ రావు, వడ్డే వెంకటయ్య, కావలి వెంకటరాములు, మరియు గ్రామ పార్టీ కార్యకర్తలు గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.

## ఒక్క తాటిపై ఉంటేనే అభివృద్ధి

**• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ • హెచ్ఏఎల్ కాలనీ అధ్యక్షులుగా టివి.ఆంజనేయులు**

**టీ మీడియా, మార్చి 29, మేడ్చల్:**



గాజుల రామారం డివిజన్ 125 హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీ" వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్నీ డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారు. కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, సంక్షేమ సంఘం సభ్యులంతా ఒక తాటిపై ఉన్నప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్కమలాకర్,సంక్షేమసంఘంనూతనఅధ్యక్షులుటివి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. శ్యాం కుమార్, సంయుక్త కార్యదర్శి హెచ్. మల్లికార్జున్, కోశాధికారి ఏ. అప్పలరాజు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం పెద్దలను శాలువాతో సన్మానించిన మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఐక్యవేదిక సభ్యులు

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**


రంజాన్ పండుగ సందర్భంగా 28వ వార్డు వెంగళరావు కాలనీ, అక్సా మసీద్ పెద్దలకు ముస్లిం పవిత్ర మైరూమా శాలువాతో సన్మానించిన వెంగల్ రావు కాలనీ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఐక్యవేదిక సభ్యులు. శనివారం 28వ వార్డు వెంగళరావు కాలనీ లోని మసీదులో ముస్లిం మత పెద్దలు, కాలనీ పెద్దలకు రంజాన్ శుభ సందర్భంగా సన్మానిస్తూ, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ ఐక్యవేదిక సభ్యులు 28వ వార్డులోని ప్రతి ముస్లింల ఇంటికి తిరిగి ఉపవాస దీక్ష విరమించడానికి పళ్ళను, ఖజురాలను పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం జరిగే ఇఫ్తార్ విందులో భాగమైతున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, బురాన్, అబ్దుల్ జబ్బర్, జానీ బాయ్, అబ్దుల్ హనాన్, అజార్, జహీర్, మక్సోద్, బేగ్, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, గంధం భరత్, శివకుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆస్పత్రి సిబ్బంది రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ రంగారావుతో వార్డులలో గల పేషంట్లను పలకరించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆస్పత్రిలో కావలసిన వసతుల గురించి సూపర్డెంట్ తో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో గల క్యాంటీన్ లో ఆహార వంటకాలను పరిశీలించి నాణ్యత గల పౌష్టికాహారాని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు అడ్వకేటర్ బాబా, గోపాల్ పేట్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, భాస్కర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి పెన్నిధి

**టీ మీడియా, మార్చి29,మేడ్చల్:**

చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 139 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 47 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయా డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో ఆసుపత్రుల పాలై ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద్ రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సుద్ అలీ, గుబ్బల లక్ష్మీనారాయణ, శేఖర్ రావు, గౌస్, బస్వరాజు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, కిషోర్ చారి, ప్రభాకర్ గుప్తా, మహమ్మద్, అజం, ఓంకార్ రెడ్డి, నదీమ్ రాయ్, బొంబాయి శ్రీను, ఈశ్వర్ గౌడ్, ప్రకాష్ లింగాయత్, తోకల నగేష్ రెడ్డి, సమ్మయ్య నేత, గౌడ్, యేసు, విజయ్ హరీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**

త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆది కర్త, సంచలనాత్మక రచయిత, శతాధిక గ్రంథకర్త , ప్రబోధా శ్రమము ను స్థాపించిన శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి వారు రచించినటు వంటి 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" వనపర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.వనపర్తి కమిటీ అధ్యక్షులు, సభ్యులు వెంకట్రాములు బద్రీనాథ్, సురేష్ కుమార్, వనపర్తి జిల్లా మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, మాజీ ఎంపిటిసి శివశంకర్ , మునిగిళ్ళ మాజీ సర్పంచ్ కొండ రవీందర్ రెడ్డి, ఎం శేఖర్ రెడ్డి ,వడ్డే సత్తన్న, రామకృష్ణారెడ్డి బుచ్చన్న, రాజు, బాలయ్య , మహేష్ , రమేష్ ,సురేష్, కృష్ణయ్య, నాగరాజు, పాల్గొన్నారు.

### అడ్వకేట్ కిసన్మానం

జిల్లా కాంగ్రెస్కార్యాలయంలో వనపర్తి జిల్లా కోర్టు న్యాయవాదుల బార్ కౌన్సిల్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గా గెలుపొందిన సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్ ని శాలువాతో సన్మానించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డిమాట్లాడుతూ కిరణ్ కుమార్ ని భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలి అని, ప్రజలకు సేవా చేస్తూ అందుబాటులో ఉండాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీర్ల జనార్ధన్ సాగర్, రాంపూర్ సహదేవుడు, తోమాలపల్లి మన్నెం, ఈశ్వర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఆరుగురు చిన్నారులు దొరికారు

**• డ్రోన్లతో గాలించి పట్టుకున్న పోలీసులు**

**టీ మీడియా, మార్చి 29, అంబేద్కర్ కోనసీమ:**



జిల్లాలో అదృశ్యమైన ఆరుగురు విద్యార్థుల ఆచూకీలభ్యమైంది. చదువుకోమని తల్లిదండ్రులు మందలించారని కారణంతో నలుగురు అబ్బాయిలు ఇద్దరు అమ్మాయిలు ఆలమూరు మండలం కండ్రికపేట నుంచి ఈ నెల 24న ఇంటి నుంచి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వారు రావులపాలెం నుంచి బస్సులో పి.గన్నవరం మండలం ఎర్రం శెట్టివారిపాలెం చేరుకుని అక్కడి నుంచి గోదావరి దిగువన లంక గ్రామాల్లో రెండు రోజులపాటు గడిపారు.అనంతరం ఈనెల 26న వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పిల్లల కోసం గాలించిన తల్లిదండ్రులకు ఆచూకీలభ్యం కాకపోవడంతో ఈనెల 28న ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు రంగంలోకి దిగి సిబ్బందితో డ్రోన్ల సహాయంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు పశ్చిమగోదావరి జిల్లా సిద్ధాంతం వద్ద పిల్లల ఆచూకీ లభ్యమైంది. అమలాపురంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎస్పీ అదృశ్యమైన ఆరుగురు విద్యార్థులను చూపించారు. వారిని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా వేగంగా ఆరుగురు విద్యార్థులను గుర్తించిన పోలీసు అధికారులకు ఎస్పీ కృష్ణారావు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు

## కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణ కేంద్రంలో గల నర్సింగ్ కళాశాల నందు కొన్నిముఖ్యమైన అంశాల కొన్ని ప్రశ్నలు వేయడం జరిగితే అందుకు అన్ని బూటకపు సమాధానాలతో ఇంత వరకు కూడా సరైన సమాచరం కూడా ఇవ్వకపోవడం అందులో వారు చేసిన అవకతవకలు ఎంత పెద్దదో ఒకసారి ఆలోచించాలని హిందూ వాహిని జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ సురభి గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో టీచింగ్ స్టాఫ్ ఏరోస్టర్ ప్రకారం నియామక విధానం దగ్గరి నుండి కళాశాల సంబంధించిన ఆరోగ్య శ్రీ నుండి లక్షల్లో విడుదల జరిగిన నిధులను దుర్వినియోగం చేశారు. అట్టి వాటిని ప్రాథమిక విచారణ జరపాలని, కళాశాల యొక్క స్టేషనరీకి సంబంధించిన నకిలీ బిల్లులు పెట్టీ షాపు వాళ్ళతో కుమ్మకూకావడం,అమాయక విద్యార్థిని ల పట్ల సియా అనే పబ్లిషర్ (యూనివర్సల్ బుక్ షోరూం)లతో కుమ్మక్కై ఎమ్మార్పీ రేటు కన్నా 25% శాతం తక్కువ తీసుకోవాల్సిన మెటీరియల్ ను ఎమ్మార్పీ రేటు లకే కొనుగోలు చేసేలా చేశారు.కాలేజ్ కి సంబంధించినటువంటి అకౌంట్ లను 2023 నుండి 2025 వరకు రికార్డ్ లను పరిశీలించి అందులో అవకతవకలు ఉన్నట్లు సమాచారం ఉన్నది కావున ప్రాథమిక విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని జిల్లా శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాం.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైనా అధికారులను నియమించి విద్యార్థినులకు వారి అభ్యోనదయమైన జీవితాన్ని తీర్చిదిద్దేల చూసేలా చూడాలని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ పాల్గొన్నారు.




## బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

**• ముఖ్యఅతిథితులుగా కోలన్ నర్సారెడ్డి**

**టీ మీడియా, మార్చి29,మేడ్చల్:** ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ,ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీసూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ (జీడిమెట్ల)అధ్యక్షులు బేకు శ్రీనివాస్ ,131 డివిజన్ (కుత్బుల్లాపూర్) అధ్యక్షులు ఎండీ జాకీర్ ఆడవార్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వాహిచారు ముఖ్య అతిథిలుగా నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా!! అవిజె జేమ్స్ ,బండి శ్రీనివాస్ గౌడ్,బాలప్ప,గడ్డం రాజేందర్ రెడ్డి ,రాధా కృష్ణ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ ,లక్ష్మి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# శ్రీశైలం వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

**• ఐపీఎస్ అధికారి దుర్మరణం**

**టీ మీడియా, మార్చి 29, నాగర్ కర్నూలు :**

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీశైలం దర్శనానికి వెళ్తున్న మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి సుధాకర్ పాతరే, ఆయన బంధువు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఉగాది పండుగ ముందురోజు నల్లమల అడవిలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆక్టోపస్ వ్యూ పాయింట్ సమీపంలో శ్రీశైలం నుంచి వస్తోన్న ఆర్టీసి బస్సు, బాధితులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఘటనలో మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి డా సుధాకర్ పాతరే, ఆయన బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ఇన్నోవా కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయ్యింది. సమాచారం అందుకున్న ఈగలపెంట పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను కారులో నుంచి బయటకు తీసారు. అనంతరం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ కు తరలించారు. అయితే దారిలో వెల్దండ సమీపంలోనే ఇద్దరు తుదిశ్వాస విడిచారు. మృతదేహాలు కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### ట్రైనింగ్ కోసం హైదరాబాద్‌కు

ప్రస్తుతం డా,సుధాకర్ పాతరే ముంబై పోర్ట్ జోన్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఆయన డి.ఐ.జి గా ప్రమోషన్ పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక విధుల్లో భాగంగా ప్రస్తుతం ఆయన లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం బంధువు భగవత్ కిషన్ రావు పాటిల్ తో కలిసి ఇన్నోవా కారులో ప్రయాణం అయ్యారు. మరి కొన్ని నిమిషాల్లో శ్రీశైలం చేరుతామనగా మృత్యువు కబళించింది. ఇక డా,సుధాకర్ పాతరే మరణ వార్త తెలియడంతో ఆయన కుటుంబంలో విషాదం నిండుకుంది. మరోవైపు డా,సుధాకర్ పాతరే మృతిపట్ల ముంబై పోలీస్ కమిషనర్ వివేక్ సంతాపం తెలిపారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :**
ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదని, అలాంటి అవకాశాన్ని పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరిండెంట్గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహోద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తో పాటు, సన్నిహితులు, సహోద్యోగులు శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ



పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకిత భావంతో నిర్వర్తించారన్నారు. శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించ డంలో కీలకంగా వ్యవహరించారన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. వీరితో పాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహోద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు, ఇతర

# మునిగిపోతున్న తండ్రి

## కాపాడిన కుమారుడు, మేనల్లుడు

**టీ మీడియా, మార్చి 29, ఛత్తీస్‌గఢ్ :**
ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు చిన్నారులు కలిసి నదిలో మునిగిపోతున్న ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు. నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడింది ఆయన కుమారుడు, మేనల్లుడే. దీంతో వారిద్దరిపై ప్రశంసలు కురుస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే**

దమ్తారికి చెందిన సంతోశ్ దేవాంగన్ తన కుమారుడు అశు దేవాంగన్(8), మేనల్లుడు మెహుల్ దేవాంగన్(10) కలిసి ప్రతిరోజులాగే శుక్రవారం రుద్రి నది బ్యారేజీకి స్నానానికి వెళ్లాడు. అయితే ఇద్దరు పిల్లలు రుద్రి నదిలోకి అనుకోకుండా జారిపడ్డారు. దీంతో వారికి వెంటనే సంతోశ్ రక్షించాడు. ఈ క్రమంలో అతడు అదుపుతప్పి నీటిలోకి జారిపోయాడు. సంతోశ్ నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన అశు, మెహుల్ వెంటనే తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మరీ అతడ్ని రక్షించారు. వెంటనే సంతోశ్?ను అంబులెన్స్?లో ధమ్తారి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సంతోశ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది.

**ప్రాణాలకు ఫణంగా పెట్టి**

నేను రోజూ మెహుల్, నా తండ్రి సంతోశ్ దేవాంగన్?తో కలిసి రుద్రి బ్యారేజీకి స్నానం చేయడానికి వెళ్తాను. మా నాన్న ఈత కొట్టడం నేర్పిస్తారు. శుక్రవారం ఉదయం 8గంటలకు స్నానం చేయడానికి వెళ్లాం. రుద్రి బ్యారేజ్ వద్ద మా నాన్న సంతోశ్ మునిగిపోతున్నాడు. నేను, మెహుల్ నదిలోకి దూకి ఆయన్ను ఒడ్డుకు చేర్చాం. ఆ తర్వాత ఛాతీపై గట్టిగా పంపింగ్ చేసి నీటిని తొలగించాం. సహాయం కోసం గట్టిగా అరిచాం. మామయ్యకు విషయాన్ని తెలియజేశాం. ఆయన 108కు ఫోన్ చేశారు. ఆ తర్వాత నాన్నను అంబులెన్స్?లో ధమ్తారి



జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆయనప్రాణాపాయం నుంచి బయటపడ్డారు" అని సంతోశ్ దేవాంగన్ కుమారుడు అశు తెలిపాడు. తాను నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన ఇద్దరు పిల్లలు నదిలోకి దూకారని సంతోశ్ తెలిపారు. వారి ప్రాణాలను ఫణంగా పెట్టి తన ప్రాణాలను కాపాడారని చెప్పారు. తనను నది నుంచి కష్టపడి బయటకి తీసుకొచ్చారని వెల్లడించారు.

**పిల్లలు ధైర్యం ప్రదర్శించారు**

"ధమ్తారిలోని రుద్రి బ్యారేజ్ వద్ద ఒక తండ్రి తన కొడుకు, మేనల్లుడితో కలిసి శుక్రవారం స్నానం చేయడానికి వెళ్లాడు. అతను అకస్మాత్తుగా నీటిలో మునిగిపోయాడు. ఆ తరువాత ఇద్దరు పిల్లలు ధైర్యంగా ఆ వ్యక్తిని కాపాడారు. సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు" అని పోలీసులు తెలిపారు.



## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టి మీడియా ,మార్చి 28 ,మక్తల్ :**మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక పిఏసిఎస్ కార్యాలయం వద్ద పౌర సరఫరాల సంస్థ వరిదాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి ,%=ణఉ% రాంచందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ ను సంతోషంగా జరుపుకోవాలి

**-జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, మార్చి 29, వనపర్తి బ్యూరో :** రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం తరపున వనపర్తిలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జాలుద్దీన్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, జామా మసీదు ప్రధాన కార్యదర్శి అబ్జాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా కొనసాగుతున్న ఇంటి పన్ను వసూళ్లు

**టీ మీడియా , మార్చి 28 ,ఆత్మకూరు :** ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో ఎల్ఆర్ఎస్ ఇంటి పన్నులు,నల్ల పన్నులు వసూలు జోరుగా సాగుతున్నాయని అధికారులు తెలిపారు. సిబ్బంది ప్రతి ఇంటింటికి తిరుగుతూ పన్నులు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగిస్తుండడంతో ఇంకా రెండు రోజుల సమయం మిగిలి ఉందని పన్నులు గట్టి మున్సిపల్ అభివృద్ధికి చేయూతనివ్వాలని, ఆత్మకూర్ మున్సిపల్ నందు 57% ఎల్ఆర్ఎస్ వసూలు అయ్యాయని, ప్రస్తుత 25 శాతం ఎల్ఆర్ఎస్ కట్టిన వారికే వర్తిస్తుందని, ఇల్లు కట్టుకోవాలన్నా ప్లాటు అమ్ముకోవాలన్న ఎల్ఆర్ఎస్ ఉండాలని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

**ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**టీ మీడియా , మార్చి 29 ,ఖమ్మం:** తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే.. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరగిద్దాం, పంచాంగ శ్రవణం విని.. అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు..అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ మేరకు ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి.. శనివారం ఓ ప్రకటన వెలువడింది.



## కాల్పులతో ఉలిక్కిపడ్డ పాతబస్తీ

- **అసలు ఏం జరిగిదంటే..?**



**టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్‌లో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. గుడి మల్కాపూర్ పరిధిలోని కింగ్స్ ప్యాలెస్‌లోని ఆనం మీర్జా ఎక్స్‌పోలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వివిధ రకాల వ్యాపారులు భారీగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య చిన్నపాటి గొడవ కాల్పుల దాకా వెళ్లింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం(మార్చి 29) ఉదయం 8 గంటల ప్రాంతంలో కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ సందర్భంగా స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజున ఉదయం టాయ్స్ స్టాల్ ఫారుక్ అహ్మద్ అతని సోదరుడు సయ్యద్ హారున్ బొమ్మల షాపు నిర్వహిస్తున్నారు. వీరి పక్కనే దుబాయ్‌కు చెందిన తౌఫిక్ పెర్ఫ్యూమ్ షాప్ నిర్వహిస్తున్నాడు. అయితే ఒక పెర్ఫ్యూమ్ ఉచితంగా ఇవ్వాలని ఫరూక్ అహ్మద్ అడిగాడు. ఆందుకు తౌఫిక్ నిరాకరించాడు. దీంతో ఇద్దరి మధ్యలో తీవ్రస్థాయిలో గొడవ జరిగింది.పెర్ఫ్యూమ్ అమ్మే వ్యక్తి టాపిక్ ఆర్గనైజర్ అయిన మీర్ హసీబుద్దీన్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో బొమ్మల షాపు నిర్వహకులను పిలిచి హసీబుద్దీన్ మందలించేందుకు ప్రయత్నించాడు. దీంతో మరోసారి వీరి మధ్య గొడవ జరగగా, ఇంతలో ఆర్గనైజర్ హసబుద్దీన్ తన వద్ద ఉన్న పిస్టల్ తీసుకుని గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కాల్పులు జరిపిన వ్యక్తి హసీముద్దీన్ పరిగి మాజీ సర్పంచ్‌గా గుర్తించినట్లు ఏసీపీ మునావర్ తెలిపారు. ఈ గొడవతో సంబంధం లేకున్నా అదేపనిగా హసిముద్దీన్ కాల్పులు జరిపినట్లు తెలిపారు. హసీముద్దీన్‌కు నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గన్ లైసెన్స్ ఉందని అన్నారు. అయితే రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపినట్లు నిర్ధారించారు. హసీముద్దీన్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ మునావర్ వెల్లడించారు




## ఖమ్మం నగరానికి రింగ్ రోడ్

**-భద్రాద్రి ఆలయ అభివృద్ధికి 34 కోట్ల మంజూరు**

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**టీ మీడియా, మార్చి 29 ఖమ్మం:**ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి– భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ – ఇల్లెందు – భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం– ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగాఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**సిట్ విచారణకు హాజరైన శ్రవణ్ రావు**

**పోలీసులకు సహకరించాలని సుప్రీం ఆదేశం**

**టీ మీడియా, మార్చి 29, హైదరాబాద్ బ్యూరో :**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడుగా ఉన్న శ్రవణ్‌రావు శనివారం సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. మార్చి 29న తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన, విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు. పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌రావును సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆయన్ను అరెస్టు చేయొద్దని తెలిపింది. శ్రవణ్‌ను విచారణ చేస్తే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.



ఐదు గంటలుగా కొనసాగుతున్న విచారణ : ఫోన్? ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావును పోలీసులు ఐదుగంటలుగా విచారిస్తున్నారు. ఫోన్? ట్యాపింగ్ పరికరాలను ఎక్కడ కొనుగోలు చేశారు? సర్వర్? కేంద్రాలను ఎవరు చెబితే ఏర్పాటు చేశారు? అనే విషయాలపై గత ప్రభుత్వంలో శ్రవణ్?రావుకు ఉన్న పరిచయాలపై జూబ్లీహిల్స్? పోలీసులు ప్రశ్నించినట్లుగా తెలిసింది శ్రవణ్? రావు అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఎవరెవరితో టచ్?లో ఉన్నారు? అనే విషయాలపై కూడా పోలీసులు ఆరా తీసినట్లుగా సమాచారం. ఫోన్? ట్యాపింగ్ కేసు తెరపైకి వచ్చిన తర్వాత పరారైన శ్రవణ్? రావు విదేశాల్లో ఏయే ప్రాంతాల్లో తలదాచుకున్నారు అనే విషయాలపై ప్రశ్నించినట్లుగా తెలిసింది. ఎవరెవరితో శ్రవణ్?రావు సంప్రదింపులు జరిపారు అనే దానిపై కాల్? డేటా ఆధారంగా పోలీసులు ఆరా తీసినట్లుగా సమాచారం. ఫోన్? ట్యాపింగ్ వ్యవహారంలో కీలక సూత్రదారి ఎవరు అనే కోణంలో పోలీసులు ప్రశ్నిస్తున్నట్లుగా తెలిసింది. కాగా విచారణ రాత్రి 8 గంటల వరకు కొనసాగే అవకాశం ఉంది.

**కుటుంబ సభ్యులకు నోటీస్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉండి అమెరికాలో తలదాచుకున్న ఓ మీడియా సంస్థ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇటీవల నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 29న(శనివారం) తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అందులో సిట్ సూచించింది. నోటీస్ ప్రతిని ఈనెల 26న హైదరాబాద్‌లోని ఆయన కుటుంబసభ్యులకు అందజేసింది.

**రెడ్‌కార్నర్ నోటీస్ కూడా**

2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్?లో కేసు నమోదైన వెంటనే ఆయన తొలుత లండన్‌కు వెళ్లారు. వెంటనే అక్కడి నుంచి అమెరికాకు వెళ్లిపోయారు. సిట్ విచారణకు రాకుండా గత కొన్ని నెలలుగా అక్కడే ఉండిపోయారు. ఇటీవలే ఆయనపై అమెరికాలో రెడ్‌కార్నర్ నోటీస్ సైతం జారీ అయింది. తనకు ముందస్తు బెయిల్‌ను నిరాకరిస్తూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ శ్రవణ్ రావు ఇటీవలే సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు.

**దర్యాప్తునకు సహకరించాలి**


దానిపై ఈనెల 24న జరిగిన విచారణలో శ్రవణ్ రావును అరెస్ట్ చేయకుండా ఆయనకు మధ్యంతర ఉపశమనం లభించింది. కానీ ధర్మాసనం పోలీసుల దర్యాప్తునకు సహకరించాలనే షరతు విధించింది. అందుకు పిటిషనర్ న్యాయవాది అంగీకరిస్తూ అవసరమైతే ఆయన 48 గంటల్లోగా భారత్‌కు తిరిగి వస్తారని సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే 72(3 రోజులు) గంటల గడువు విధిస్తూ శనివారం తమ వద్ద విచారణకు రావాలని సిట్ స్పష్టం చేసింది. దీంతో ధర్మాసనానికి ఇచ్చిన హామీ ప్రకారం శ్రవణ్‌రావు ఈ రోజు విచారణకు హాజరయ్యారు.

**ప్రధాన అభియోగం ఇదే**

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ కేంద్రంగా ఎవరెవరిపై నిఘా ఉంచాలనే విషయంలో శ్రవణ్ రావు సూచన మేరకే కీలక నిందితులు ప్రభాకర్రావు, ప్రణీత్ రావు నడుచుకున్నారనేది తెలంగాణ దర్యాప్తు సంస్థ ప్రధాన అభియోగం. శ్రవణ్ రావు తాను చేసిన సర్వే ఆధారంగానే పలువురిపై నిఘా ఉంచాలని కీలక నిందితులకు సూచించారని ప్రాథమిక ఆధారాలను బట్టి దర్యాప్తు అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్‌కు లబ్ధి చేకూర్చేందుకే**

2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్?కు లబ్ధి చేకూర్చేందుకే కాంగ్రెస్ అభ్యర్థులతోపాటు వారికి ఆర్థిక వనరులు సమకూర్చుతున్న వ్యాపారులపై నిఘా ఉంచాలని శ్రవణ్ రావు సూచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. శ్రవణ్? రావును విచారించడం ద్వారా ఈ విషయాలపై స్పష్టత రానున్నట్లు భావిస్తున్నారు. మీడియాలో పనిచేస్తూ బీఆర్?ఎస్?కు లబ్ధి చేకూర్చాల్సిన అవసరమేందుకనే విషయాన్ని తేల్చడం ద్వారా ఈ కేసు కీలక మలుపు తిరుగుతుందని దర్యాప్తు అధికారులు నమ్ముతున్నారు. ఇదే జరిగితే ఫోన్ ట్యాపింగ్ వెనుక రాజకీయ ప్రముఖుల పాత్ర బహిర్గతమవుతుందనేది వారి భావనగా కనిపిస్తోంది.



## 1,600 దాటిన మృతుల సంఖ్య

**- ఇంకా పెరిగే అవకాశం**

**టీ మీడియా , మార్చి 29 , ఢిల్లీ :** మయన్మార్, థాయ్‌లాండ్‌ను శుక్రవారం రెండు భారీ భూకంపాలు వణికించాయి. ఈ పెను విపత్తులో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ భారీ ప్రకంపనల ధాటికి తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వందల సంఖ్యలో భారీ భవనాలు పేకమేడల్లా నేలమట్టమయ్యాయి. ప్రార్థనాలయాలు, సాధువుల మఠాలు కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకుని అనేక మంది విలవిల్లాడుతున్నారు. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు వివిధ ప్రాంతాల్లో ఆత్యయిక పరిస్థితిని ప్రకటించాయి. ప్రాణ నష్టం అత్యధికంగా మయన్మార్‌లోని మాండలే నగరం, దాని పరిసర ప్రాంతాల్లో జరిగింది. భూప్రకంపనల ప్రభావం భారత్‌తో పాటు చైనా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ కనిపించింది.